జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 12 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 287 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

## శంషాబాద్- షాబాద్ రోడ్డు విస్తరణ పనులు

# వెంటనే పూర్తి చేయాలి

**పనుల ఆలస్యం వల్ల ప్రజలు,వాహన దారులు తీవ్ర ఇబ్బందులు**

**కొత్వాల్ గూడ 119 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్**

**శంషాబాద్- షాబాద్ రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రాళ్ళగూడలో రోడ్డుపై బైటాయించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా**

రాజేంద్రనగర్, మే 11 (ప్రజా జ్యోతి)

శంషాబాద్- షాబాద్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని కొత్వాల్ గూడ 119 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ - షాబాద్ రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన చోటు చేసుకోవడంతో త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతూ సోమవారం కొత్వాల్ గూడ జిహెచ్ఎంసి 119 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో రాళ్లగూడలో రోడ్డుపై బిఆర్ఎస్ నాయకులు బైటాయించి ధర్నాకు దిగారు. షాబాద్ నుంచి శంషాబాద్ వైపు వస్తున్న వాహనాలు పెద్ద ఎత్తున రోడ్డుపై నిలిచిపోవడంతో కిలోమీటర్ ట్రాఫిక్ నిలిచిపోయింది. దీనితో పోలీసులు అక్కడికి చేరుకొని ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా కొనమొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా రాళ్లగూడ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రోడ్డు పనుల కారణంగా ఎక్కడ చూసినా దుమ్ము, ధూళి వ్యాపించి స్థానిక ప్రజలు శ్వాసకోశ సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. వాహనదారులు అయితే నరకం చూస్తున్నారు. ఎంతోమంది బైక్ పై వెళ్లే వాహనదారులకు దుమ్ము కళ్ళల్లో పడి రోడ్డు ప్రమాదాలు జరిగిన ఘటనలు ఎన్ని ఉన్నాయి అన్నారు. గత తొమ్మిది నెలలుగా ప్రజలు నరకం చూస్తున్న అధికారులకు కనువిప్పు కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే రానున్న జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుచ్చి రెడ్డి, రాజేందర్,జయసింహ, మంచర్ల శ్రీనివాస్ ,మల్లేష్ ముదిరాజ్, పరందములు, వెంకట్ రెడ్డి,పెదిరిపాటి మురళి గౌడ్, హన్మంతు ముదిరాజ్ ,పవిత్ర సాగర్, కొండ దర్శన్, విజయ్ గౌడ్, మురళి గౌడ్ ,రాచమల్ల రమేష్ , రాహుల్ అప్ప, రమేష్ రాథోడ్,గుంటి చరణ్ ,బక్క శ్రీకాంత్, పెట్రోల్ సాయి, రాచమల్ల కార్తీక్, బాత్కు మహేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.







## శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో రెండో రోజు ఏసీబీ తనిఖీలు

### రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి సమక్షంలో విచారించిన ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్

రాజేంద్రనగర్, మే 11 (ప్రజా జ్యోతి)




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తహశీల్దార్ కార్యాలయం మరోసారి ఏసీబీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. కేవలం 2 రోజుల వ్యవధిలోనే అధికారులు రెండోసారి శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేయడం తీవ్ర కలకలం రేపింది. అవినీతి ఆరోపణలు, భూ బదలాయింపులపై ఆరోపణలపై పలువురు బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల ఆధారంగా రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఈ పైల తనిఖీలు జరగుతున్నాయి. సోమవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఏసీబీ అధికారులు, సిబ్బందిని బయటకు వెళ్లనివ్వకుండా రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి సమక్షంలో గంటల తరబడి రికార్డుల సోదాలు, అధికారుల విచారణ కొనసాగించారు.

**ఫిర్యాదుల ఆధారంగానే తనిఖీలు**

మొదటిరోజు శుక్రవారం జరిగిన తనిఖీల్లో కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే, మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉండటం, అలాగే రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతిపై స్పష్టమైన ఆధారాలు లభించడంతో డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మళ్లీ సోమవారం రెండవ రోజు తనిఖీలకు దిగారు. భూమి రికార్డుల మార్పిడి, రిజిస్ట్రేషన్ అంశాల్లో కొందరు అధికారులు భారీగా ముడుపులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఫిర్యాదులు అందాయి. కార్యాలయంలోని వివిధ విభాగాల ఫైళ్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, వీఆర్వోలు, ఉన్నతాధికారుల వద్ద ఉన్న రికార్డులను ట్యాలీ చేశారు.అవినీతికి పాల్పడే ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని, సమగ్ర విచారణ తర్వాత నివేదిక సమర్పిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## "బేటీ బచావో కాదు... బేటా బచావోగా మారింది బీజేపీ నినాదం"




**మైనర్ బాలికపై హత్యాచారం చేసిన సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి.**

**బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, మే 11, ప్రజా జ్యోతి :

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చిలుక నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ స్పోక్ పర్సన్ రజిత రెడ్డి మాట్లాడుతూ "బేటీ బచావో" అంటూ దేశవ్యాప్తంగా నినాదాలు ఇచ్చే బీజేపీ, ఇప్పుడు "బేటా బచావో" విధానాన్ని అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. మైనర్ బాలికపై అత్యాచారం కేసులో పోక్సో చట్టం కింద కేసు నమోదైనప్పటికీ, నిందితుడు సాయి భగీరథ్‌ను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైందన్నారు. చట్టం అందరికీ సమానమైతే అధికార పార్టీల నేతల కుటుంబాలకు మాత్రం ఎందుకు మినహాయింపు ఇస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తావని హెచ్చరించారు. చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతు దేశం కోసం, ధర్మం కోసం అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బండి సంజయ్, ఇప్పుడు తన కుమారుడిని కాపాడేందుకు అధికారాన్ని ఉపయోగిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. "బేటీ బచావో" నినాదాన్ని "బేటా బచావో"గా మార్చినట్టుగా పరిస్థితి కనిపిస్తోందన్నారు. బాధితురాలి 164 సీ ఆర్ పీ సీ స్టేట్మెంట్ ఇప్పటివరకు నమోదు చేయకపోవడం కూడా చట్టపరమైన నిర్లక్ష్యమేనని ఆరోపించారు. రాష్ట్ర డీజీపీ స్థాయి మహిళా అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి, హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు గంటల తరబడి స్వీకరించకపోవడం, ఫిర్యాదును మార్చమని ఒత్తిడి తేవడం, కేసు వెనుక పెద్దలు ఉన్నారని చెప్పడం వంటి ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. న్యాయం కోసం బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ - మిగతా 7లో

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్, మే 11 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర స్పీకర్, వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు మంజూల,రెహనా బేగం తాజుద్దీన్, నర్సింలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, డిసిసి కార్యదర్శి బాబా ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాములు, నాయకులు బుచ్చయ్య గౌడ్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో ప్రాణాలకు రక్షణగా నిలిచిన మానవత్వం

**– గాయపడిన వారిని సొంత వాహనంలో తరలించిన టి జె ఏం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు**




**వికారాబాద్ ప్రతినిధి, మే11(ప్రజా జ్యోతి):** వికారాబాద్‌లోని రామయ్యగూడ పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. బైక్‌పై ప్రయాణిస్తున్న వారిని బొలేరో వాహనం ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పటివరకు పోలీస్ స్టేషన్‌లో ఉన్న పరిగి ప్రాంతానికి చెందిన బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి, టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. హనుమంతు ముదిరాజ్ ప్రమాదాన్ని గమనించారు. వెంటనే స్పందించిన ఆయన, అంబులెన్స్ కోసం వేచి చూడకుండా మానవతా దృష్టితో గాయపడిన యువకులను తన స్వంత వాహనంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సంబంధిత సమాచారం వికారాబాద్ పోలీసులకు కూడా తెలియజేశారు. ఆయన సమయోచిత స్పందన వల్ల గాయపడిన వారికి తక్షణ చికిత్స అందడంతో ప్రాణాపాయం తప్పినట్లు తెలుస్తోంది. స్థానికులు హనుమంతు ముదిరాజ్ చేసిన ఈ సేవను ప్రశంసిస్తూ, ఇలాంటి మానవత్వం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.

## ప్రజావాణి ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం

**– ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి,మే11( ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, స్వయంగా ఫిర్యాదుదారులను కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆమె తక్షణ స్పందన చూపుతూ సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చట్టపరమైన అంశాల్లో ఆలస్యం లేకుండా పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును కంప్యూటరైజ్ చేసి, పరిష్కారం వరకు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఉంచుతున్నామని ఎస్పీ తెలిపారు. అవసరమైతే ఎప్పుడైనా తనను నేరుగా సంప్రదించవచ్చని బాధితులకు హామీ ఇచ్చారు.

## యువత క్రీడలపై ఆశక్తి చూపాలి

**– స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




**ధారూర్, మే 11(ప్రజా జ్యోతి) :**యువత క్రీడలపై ఆశక్తి చూపాలని, క్రీడలు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయని, శారీరక దృఢత్వం, స్నేహ భావం అలవడుతుందని రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్పీకర్ సతీమణి క్రీస్తు శేషులు గడ్డం శైలజమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన గడ్డం శైలజమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ – 2026 ఫైనల్ లో గెలుపొందిన ధారూర్ టీం మరియు రన్నర్ గా నిలిచిన గట్టేపల్లి టీంలకు కప్ లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, డిసిసి కార్యదర్శి బాబా ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాములు, నాయకులు బుచ్చయ్య గౌడ్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు ఆత్మహత్య




**దోమ మే 11 ( ప్రజా జ్యోతి ) :** ఇంటి ప్లాట్ విషయంలో గొడవ జరగడంతో ఓ హోంగార్డు మనస్థాపానికి గురై చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన దోమ పోలిస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాస్పల్లి గ్రామానికి చెందిన తలారి వెంకటయ్య(47) వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గ్రామంలోని తన ఇంటి వెనుకాల ప్రాంతంలో ఉన్న 60 గజాల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన కుందేళ చంద్రయ్య వద్ద 40 ఏళ్ల క్రితం అతని తండ్రి కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి ఆ స్థలానికి ఎలాంటి ఫెన్సింగ్ చేయకుండా ఖాలీగా ఉన్నప్పటికి, ఇటివలే ఆ స్థలానికి ఫెన్సింగ్ చేసుకునేందుకు కడ్డిలను పాతేందుకు వెళ్ళాడు. కడ్డీలను పాతుతుండగా, కుందేళ చంద్రయ్య మనుమడు కుందేళ మల్లేశ్ ఈ స్థలం తమదని, ఈ ప్రాంతంలో కడ్డీలను పాతడానికి వీలు లేదని గొడవకు తెర లేపారు. పాతిన కడ్డీలను విరగొట్టడంతో మనస్థాపానికి గురై తన పోలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అనంతయ్య పోలీసులకు సమాచారం అందించి, ఘటన స్థలానికి వెళ్లారు. అప్పటికే అతను మృతి చెందగా, పోలీసుల సహాయంతో మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ అనుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడికి భార్య విజయలక్ష్మి, ముగ్గురు కుతుర్లు ఉండగా, పెద్ద కూతురు అశ్విని వివాహం జరిగింది. ఇద్దరు కుతుర్లు వైష్ణవి, అక్షిత ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కుందేళ మల్లేశ్పై కేసు నమోదు చేశామని ఎస్ఐ వసంత్ జాదవ్ తెలిపారు.

# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

**– ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊరుకోం**
**– మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**




**తాండూరు మే 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న సర్వే నంబర్ 129, 130లోని 16 గుంటల ప్రభుత్వ భూమిలో ఏవిధమైన అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణం పనులను మున్సిపల్ అధికారులు అడ్డుకుని కూల్చివేశారు . వివరలోకి వెళ్తే వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న 129,130 సర్వే నంబర్లలో ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలోనే నిర్మిస్తున్న సిమెంటు గోడలను మున్సిపల్ అధికారులు జెసిబి సహాయంతో కూల్చి వేశారు. ఇట్టి భూమి విషయమై గత కొద్ది రోజులుగా సాగుతున్న అక్రమ నిర్మాణ పనులకు అడ్డుకట్ట వేశారు అధికారులు రికార్డుల్లో మాత్రం ప్రభుత్వ భూమి అని తాండూరు తహాసిల్దార్ తార సింగ్ వివరించగా అట్టి భూమి ముమ్మాటికీ మాదే అని రాజకీయ ప్రోత్బలంతో ఓ వ్యక్తి మాది అంటూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి కుట్ర పడుతున్నాడని అధికారులు తేల్చివేశారు. తాండూర్ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ ప్రోత్సాహం అధికార అహంకారంతో దర్జాగా నిర్మాణం పనులు చేపట్టడంతో మున్సిపల్ అధికారులు మాత్రం వాళ్ల పనులు వాళ్ళు చేసి వేశారు. దీంతో అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిడి పెరిగినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలంలో ఎంతటి వారైనా అక్రమ నిర్మాణాలు చేపడితే నిర్దక్షిణంగా కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం పై పలువురు ప్రజలు, స్థానిక కౌన్సిలర్లు ప్రశంసిస్తున్నారు. అధికార దాహం రాజకీయ ప్రోత్సహించే ప్రైవేటు భూములను కొనుగోలు చేయాలని హెచ్చరిస్తున్నారు. ప్రజాధనాన్ని కాజేసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ మే 11 (ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. రోడమేస్త్రీ నగర్ వాసులు రఫియా బేగమ్ రూ. 35,000/– గాజులరామారం వాసులు పెరుమల్ల రవి రూ. 35000, మొహమ్మద్ రుక్ఉద్దిన్ రూ. 27,500/–దుండిగల్ వాసులు గైక్వార్డ్ రాజు రూ. 54,000/– జగద్గిరిగుట్ట వాసులు ఫాతీమా రూ. 60,000/– సుభాష్ నగర్ వాసులు ముంతాజ్ బేగమ్ రూ. 60,000/–గాజులరామారం వాసులు నేమూరి శ్రీనివాస్ గౌడ్ రూ. 37,500/–దూలపల్లి వాసులు హిమ బిందు సురకాంతి రూ. 42,000/– కుత్బుల్లాపూర్ వాసులు కమ్మరి బ్రహ్మయ్య రూ. 50,000/–ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో విద్యార్థి వేదన దీక్ష.. జీవో 7పై ఆగ్రహం

**– జీవో 7 రద్దు చేయాలి -- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం డిమాండ్**
**– టి.చిరంజీవులు లిచామకూర రాజు**



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.7ను తక్షణమే రద్దు చేసి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు డిమాండ్ చేశారు. సోమవారం ఎల్బీనగర్‌లో సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "విద్యార్థి వేదన దీక్ష"లో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే విధానంతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆయన విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యం ఇస్తూ పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత విద్య దూరం చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ కెవి గౌడ్ ఉపాధ్యక్షులు బోయిని రాఘవేంద్ర ముదిరాజ్ కార్యదర్శి బాలస్వామి విద్యార్థి యువజన విభాగం వర్కింగ్ సర్దార్ శ్రీను రమేష్ గౌరీ శంకర్ తెలంగాణ రక్షణ వేదిక అధ్యక్షులు చింతల విజయ్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసం సత్యనారాయణ బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రెండ్ నాయకులు వైరు శేఖర్ అయిలి వెంకన్న గౌడ్ ప్రముఖ బీసీ ఉద్యమ నాయకులు రాయబండి పాండు రంగాచారి కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నూరు శ్రీనివాసులు తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రెండ్ యూనియన్ అధ్యక్షులు నకరికంటి శ్రీనివాస్ గౌడ్ నక్క మహేష్ యాదవ్ బీసీ ఇంటివ్యాచువల్ ఫోరం సభ్యులు లింగేష్ యాదవ్ బీసీ ప్రభంజనం కన్వీనర్లు ఉప్పు సత్యనారాయణ జాల రాధా కిషన్ వెంకన్న బీసీ పొలిటికల్ రెంట్ కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్ బైరు శేఖర్ గంగపుత్ర పలువురు బీసీ, విద్యార్థి, కార్మిక సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**– సాధారణ ప్రజలకు ఓ నీతి.. మంత్రి కొడుక్కి మరో నీతా**
**– బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్**



**కొత్తూర్ మే 11 (ప్రజా జ్యోతి):** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనా చర్యలు తీసుకోకపోవడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాధారణ ప్రజలకు ఓ నీతి.. మంత్రి కొడుక్కి మరో నీతా అని ప్రశ్నించారు. బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని విమర్శించారు. ఒక మైనర్ బాలిక మూడు నెలలుగా న్యాయం కోసం పోరాడాల్సి రావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బాధితురాలు,ఆమె కుటుంబాన్ని నేరస్థుల్లా వేధించడం అత్యంత దారుణమని మండిపడ్డారు. "బేటీ బచావో" అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకత్వం,ఇప్పుడు కేంద్ర మంత్రి కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం వహిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఒక మైనర్ బాలిక అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు వెంటనే స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన అన్నారు.

## 109 లీటర్ల వివిధ కంపెనీల అక్రమ మద్యం అమ్మకం మహిళ అరెస్ట్

**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్‌బీ నగర్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్ మార్కెట్ వీధి సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం తెల్లవారుజామున దాడి నిర్వహించిన పోలీసులు, నీలం నాగలక్ష్మి 35 అనే మహిళ అనుమతులు లేకుండా ప్రజలకు మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఆమె వద్ద నుండి వివిధ కంపెనీలకు చెందిన సుమారు 109 లీటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎల్‌బీ నగర్పట్టం 34 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు.

## ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఎడ్యుకేషన్ వీక్"

**– ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






**ఉప్పల్, మే 11, ప్రజా జ్యోతి :** తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమాలలో భాగంగా ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించిఅభినందించారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. స్కూల్ అభివృద్ధికి 18 కోట్లు కేటాయించడం జరిగింది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ , హెచ్ఎం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

**ఉప్పల్, మే 11 , ప్రజా జ్యోతి :** చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్లలో 1 కోటి 48 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలో బస్తీల్లో సీసీ రోడ్డు , స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ ( ఎస్ డబ్ల్యు డి ) పైప్ లైన్ సీవరేజ్ లైన్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి 1 కోటి 48 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్లైన్లు, వర్షపు నీటి కోసం స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ ట్రంక్ లైన్లు, సిసి రోడ్లు దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతుందని అన్నారు, మాజీ కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ఒక ప్రణాళిక బద్దంగా డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందించారు మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ లో నీ బ్యాంక్ కాలనీలో ఆటో స్టాండ్ నుండి ఫణి మెడికల్ షాప్ వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్, మరియు ఆటో స్టాండ్ నుండి వార్డు కార్యాలయం వరకు సిసి రోడ్ల పనులు చేపడుతున్నామని, సాయిరాం నగర్ కాలనీలో డ్రైనేజ్ పైప్ లైన్ పనులు మొదలు పెట్టామని అదేవిధంగా కళ్యాణ్ పూరిలో డ్రైనేజ్ పైప్ లైన్



పనులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవతో శంకుస్థాపన చేశామని, అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలుపుతూ, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యుల ప్రతిపాదనలు ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని వారికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, వి బి నరసింహ, జల్లి మోహన్, బాలకృష్ణ గౌడ్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామాంజనేయులు, శ్యాం బంటి ,





ఒబేద్, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బస్తీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలి

**– బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ మే 11(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 127- రంగారెడ్డి నగర్ డివిజన్ లోని ఆదర్శ నగర్ కమ్యూనిటీ హాల్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) పై నిర్వహించిన రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన నాయకుల, బిఎల్ఏ ల అవగాహన సదస్సు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమ నిర్వాహణ, పాటించవలసిన నియమ, నిబంధనలు, సర్ కార్యక్రమ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో



ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు.

అదేవిధంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ లోని అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ లోని అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలని మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సబ్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద కి పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి వినతి పత్రం అందించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ అక్రమ ప్లాంట్ల వలన బుగర్భజలు అడుగంటుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. బుగర్భజలాలు అడుగంటడం వలన బోర్లు వెయ్యి ఫీట్లనుండి పదిహేను వందల ఫిట్లు వెయ్యాల్సి వస్తుందని, ఇలా వెయ్యడం



వలన ముందు తరాలకు నీళ్ల కరువు ఏర్పాడుతుందని తెలిపారు. వాటర్ ప్లాంట్లలో మూడు వంతుల నీరు వృధా అవుతుందని వెంటనే పాపిరెడ్డి నగర్లో ఉన్న వాటర్ ప్లాంటలని తొలగించాలని ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంత రెడ్డి, క్యాషియర్ నరసింహులు ముదిరాజ్, అడ్వైజర్ అనంతరాములు, సిహెచ్ సత్యనారాయణ రెడ్డి, ఏ. ప్రభాకర్, పి. శంకర్ రెడ్డి, ఎన్ బాల్ రెడ్డి, టి రాజిరెడ్డి, కె యాదగిరి, జె శంకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మహేష్, బస్తీ వాసులు వినతి పత్రం అందించారు.

## మాజీ ఎమ్మెల్యే చింతల కనకా రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**అల్వాల్, మే 11: (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ మాజీ ఎమ్మెల్యే చింతల కనకా రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన ఈ



కార్యక్రమంలో చింతల కనకా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చింతల కనకా రెడ్డి గారు ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీపాల్ రెడ్డి, అరుణ్, నరేందర్ రెడ్డి, రాజేందర్, సాగర్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి ఫెడరేషన్ నూతన కార్యవర్గ నియామకం

**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్(ఐ.ఎన్.టి.యు.సి) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సరూర్ నగర్ లోని ఎస్ఆర్ఎం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టియుసి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్



విశాలి ప్రసాద్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయనతో పాటు గౌరవ అతిథులుగా టి.ఎఫ్.టి.యు అధ్యక్షులు కాచం సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఐఎన్‌టియుసి ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ ముర్షిద్, ఆర్టీసీ యూనియన్ లీడర్ రాజిరెడ్డి పాల్గొని, కార్మిక సంఘాల బలోపేతం మరియు కార్మికుల హక్కుల రక్షణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి ఫెడరేషన్ నూతన అధ్యక్షులుగా బిజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ జనరల్ సెక్రెటరీగా ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తా, జాతీయ మహిళా ఛైర్మన్‌గా భవాని త్రివేది నియామకమయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కృష్ణారెడ్డి, కోడుమూరు దయాకర్, అశోక్ కుమార్ మరియు మణికంఠ బాధ్యతలు చేపట్టగా, ప్రసన్న జనరల్ సెక్రెటరీగా, గడ్డం శ్రీనివాస్ మరియు జిల్లా శ్రీనివాస్ సెక్రెటరీలుగా నియమితులయ్యారు. అలాగే జాయింట్ సెక్రెటరీలుగా అశోక్ చారి, శివరాజ్ మరియు కమిటీలో కీలక సభ్యునిగా బిజ్జల దీక్షిత్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం ఈ నూతన కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందని, కార్మిక విభాగంలో కాంగ్రెస్ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సందీప్, బాల్రాజు, కొండల్, వడ్డే రాజు, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, అనురాధ, రమేష్‌తో పాటు వందలాది మంది ఐఎన్‌టియుసి ఫెడరేషన్ సభ్యులు మరియు కార్మిక నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## ఇబ్రహీంపట్నం డివిజన్లో ప్రజావాణికి 25 అర్జీలు...

**అర్జీలు పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు**

**ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి**

**ఇబ్రహీంపట్నం 11 మే ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్లో నిర్వహించిన ప్రజావాణికి 25 అర్జీలు అందాయని ఆర్డీవో తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో, ఆర్డిఓ అనంతరెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డివిజన్ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్, ఇబ్రహీంపట్నం, యాచారం,



మంచాల, మాడుగుల మండలాలకు చెందిన ప్రజలు వివిధ అంశాలపై ఆర్డీవోకు అర్జీలు పెట్టుకున్నారు చేశారు. అనంతరం ఆర్డిఓ అనంతరెడ్డి ఆర్జీలపై స్పందిస్తూ, సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 25 అర్జీలు అందాయని తెలిపారు. అందిన అర్జీలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలి

**- డా. మెతుకు ఆనంద్**

**వికారాబాద్ ప్రతినిధి, మే11(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధారూర్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన





ఆయన, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలులో అధికారుల మధ్య సమన్వయం లోపించిందని విమర్శించారు. గట్టేపల్లి గ్రామంలో వారం క్రితం ప్రారంభించిన వడ్ల కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు కొనుగోలు జరగకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హమాలీలు లేరనే కారణంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొక్కజొన్న, జొన్న, వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు రహదారులపై ఆందోళనలు చేపడుతున్నారని తెలిపారు. వర్ష సూచనలు, నిల్వ సౌకర్యాల లేమి కారణంగా రైతులు తక్కువ ధరలకు పంట అమ్ముకుని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల



**కుత్బుల్లాపూర్ మే 11 (ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ డబల్ బెడ్రూంలో మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో మరియు ఫ్రీ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు.

## మోదీ సభ విజయానికి కార్యకర్తల అంకితభావమే

**హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్**

**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన హస్తినాపురం ప్రజలందరికీ నాయకులకు కార్యకర్తలకు మహిళలు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సభ విజయవంతం కోసం గత 15 రోజులుగా ప్రతి కాలనీ గల్లి గల్లి కి కడప కడపకు వెళ్లి ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మోర్చా సభ్యుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల సహకారం, కార్యకర్తల అంకితభావమే సభ విజయానికి కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఐక్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## నాంచేరి గ్రామంలో ఘనంగా బీరప్ప మల్లన్న జాతర

**– ప్రత్యేక పూజలు పాల్గొని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**



**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** నాంచేరి గ్రామంలో బీరప్ప మల్లన్న జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. జాతర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీరప్ప మల్లన్న జాతర గ్రామ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. సర్పంచ్ అశోక్, కౌన్సిలర్పెద్దోళ్ల దయాకర్, జై సింహారెడ్డి, అశోక్, అమరేందర్ గౌడ్, పత్తి సత్యనారాయణ, గణేష్, గ్రామ యువకులు, మహిళలు మరియు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల



**కుత్బుల్లాపూర్ మే 11 (ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ డబల్ బెడ్రూంలో మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో మరియు ఫ్రీ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు

## కంటోన్మెంట్ నాలాలు, డ్రైనేజీల పునరుద్ధరణపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి,మే11.(ప్రజా జ్యోతి):** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూరిన 303 కోట్ల రూపాయలతో కంటోన్మెంట్ ప్రాంతంలో చేపట్టనున్న నాలాలు, డ్రైనేజీల పునరుద్ధరణ పనులపై సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 303 కోట్ల రూపాయలు సమకూరి 6 నెలలు అవుతుందని, బోర్డుకు ఇంత పెద్ద మొత్తం సమకూరడం చరిత్ర అని, అన్ని డిపార్ట్మెంట్ ల అధికారులు సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లి నవ కంటోన్మెంట్‌లి నిర్మాణానికి బాటలు వేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో కంటోన్మెంట్ బోర్డు అధికారులు దేవేందర్, ఉమాశంకర్,రాజ్ కుమార్, మహేందర్, శశాంక్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ మాల ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి,మే11.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తుకారాం గేట్ నార్త్ లాలాగూడలోని పహాడీ హనుమాన్ టెంపుల్‌లో నిర్వహించిన హనుమాన్ మాల ఇరుముడి మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. 41 రోజుల పాటు కఠిన నియమ నిష్ఠలతో హనుమాన్ మాల ధరించి, సోమవారం ఇరుముడితో కొండగట్టుకు బయలుదేరుతున్న స్వాములకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భక్తులందరికీ ఆంజనేయస్వామి ఆశీస్సులు లభించి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజావాణిలో 5 అర్జీలు



**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఐదు అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. విద్యాశాఖకు సంబంధించిన ఒక అర్జీ, రవాణా శాఖకు ఒకటి, రెవెన్యూ శాఖకు రెండు, పంచాయతీరాజ్ శాఖకు ఒక అర్జీ అందినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు.

# పీఎం శ్రీ పథకంతో ప్రభుత్వ కళాశాలకు డిజిటల్ హంగులు

- చేవెళ్ల డిగ్రీ కళాశాలకు రూ.3 కోట్ల నిధులు
- డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభించిన కౌన్సిలర్ మనీషా అనంతరెడ్డి, ప్రిన్సిపల్





**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం ద్వారా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చేవెళ్ల మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం శ్రీ పథకం కింద రూ.3 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాలలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఫర్నిచర్‌తో పాటు పలు సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలతతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను కౌన్సిలర్ మనీషా అనంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య అందించడంలో పీఎం శ్రీ పథకం కీలకంగా మారిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యావ్యవస్థలో డిజిటల్ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి










- చేవెళ్ల మోడల్ స్కూల్లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం
- విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్‌రెడ్డి

**చేవెళ్ల మే11(ప్రజా జ్యోతి):** వేసవి సెలవులను వృథా చేయకుండా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా రెడ్డి సూచించారు. పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల చేవెళ్లలో సోమవారం ప్రారంభమైన సమ్మర్ క్యాంప్ ను మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ పాల్గొని క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా..మున్సిపల్ చైర్మన్ సమతారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లకే పరిమితమవుతున్నారని, అలాంటి పరిస్థితి నుంచి బయటపడి సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, యోగా, కరాటే, కంప్యూటర్ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్మెంట్, సైన్స్ ప్రయోగాలు, క్విజ్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడతాయని తెలిపారు. కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ చిన్నతనంలో ఇలాంటి అవకాశాలు అందుబాటులో లేవని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మొదటి రోజే సుమారు 70 మంది విద్యార్థులు క్యాంప్‌లో పాల్గొనడం విశేషమని మండల విద్యాధికారి పురందాస్ తెలిపారు. విద్యార్థులకు స్నాక్స్ కూడా అందించినట్లు చెప్పారు. మండలంలోని 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఇంకా క్యాంప్‌లో చేరవచ్చని పేర్కొన్నారు. క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని, విద్యార్థులు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ చిన్నప రెడ్డి తెలిపారు.


## వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

---- రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్, మే 11 (ప్రజా జ్యోతి):** రాబోయే వర్షాకాలంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్, చాంద్రాయణగుట్ట , జంగం మెట్, పలుకునుమ, బహదూర్ పుర సర్కిళ్ల లో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అదికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ , హైడ్రా, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు ...తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా గుర్తించిన వర్షాకాలంలో నీరు నిలచి ఉండే 30 పాయింట్ల ను ప్రస్తావిస్తూ , వర్షాకాలంలో నీరు నిలువ ఉండే ప్రాంతాలలో ఇప్పటినుంచే జాగ్రత్తలు తీసుకొని నీరు నిలవకుండా ఉండడానికి కావలసిన పనులు చేయాలన్నారు . అందుకోసం హైడ్రా, జీహెచ్ఎంసీ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ లలో నీరు నిలిచే ప్రాంతాలు 15 ఉన్నాయని, మిగతా సర్కిళ్లలో 15 పాయింట్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడ్రా రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జీ మహేష్, జీహెచ్ ఎంసీ రాజేంద్రనగర్ జోన్ ఇంచార్జీ ఎస్ ఈ నరేందర్ గౌడ్, ఈఈ లు వెంకట శేషయ్య, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెలుగుల అరక మే 10రంగా రెడ్డి :** కల్వకుర్తి నియోజకవర్గం, మాడ్గుల మండలం కలకొండ బచ్చమోని సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఁ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక కసహాయం 3000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ స్ పార్టీ గ్రామ అధ్యక్షులు చింతపల్లి బాలరాజ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఎల్లికంటి సైదులు డొంకి శ్రీనివాసులు బి ఆర్ ఎస్ పార్టీ వార్డ్ సభ్యులు పల్లె నరేష్ గోరెంట్ల శ్రీశైలం డొంకి రాము రాజమోని శ్రీశైలం ఆంబోజు జంగయ్య బి ఆర్ స్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత.

లేమూరులో ఘనంగా బీరప్ప స్వామి పండుగ
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.
హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.





**కొత్తూర్ మే 11 (ప్రజా జ్యోతి):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని లేమూరు గ్రామంలో సోమవారం బీరప్ప స్వామి పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రముఖులు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు నాయకులు తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 85 ఫిర్యాదులు

- తక్షణ పరిష్కారం అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి
- సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు



**ఇబ్రహీంపట్నం 11 మే ప్రజాజ్యోతి:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 85 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టరేట్‌కు బస్సులు నడపాలి
- ప్రజావాణిలో పీడీఎస్‌యూ వినతులు

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. అలాగే చేవెళ్ల నుంచి కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి బస్సులు నడపాలని కోరింది. ఈ మేరకు చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి శంకర్‌పల్లి మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ అనుమతులు లేకపోయినా పదో తరగతికి అడ్మిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. విద్యార్థులు చేవెళ్లలోని



పాఠశాలకు హాజరుకాకపోయినా వచ్చినట్లుగా అటెండెన్స్ రికార్డులు సృష్టించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించారని తెలిపారు. పదో తరగతి పరీక్షా కేంద్రాలు చేవెళ్లలో ఉండటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్నారు. పీడీఎస్‌యూ ఫిర్యాదు చేసిన తర్వాతే మండల విద్యాశాఖ అధికారులకు విషయం తెలిసిందని పేర్కొన్నారు. విద్య హక్కు చట్టం-2009 (ఆర్టీఈ) సెక్షన్-24ను ఉల్లంఘించినందుకు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**కలెక్టరేట్ కు బస్సులు నడపాలి**

చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాల ప్రజలు జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లేందుకు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజుకు నాలుగు బస్సులు నడపాలని కోరారు. సిటీ సబర్బన్ బస్సుల్లో జనరల్ పాస్, డే పాస్‌లు ప్రస్తుతం తొల్‌కట్ట గేట్ వరకు మాత్రమే అమల్లో ఉన్నాయని, వాటిని చేవెళ్ల వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, షాబాద్ మండల అధ్యక్షుడు అనిల్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది






- ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కమలాక్షి రాజన్
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పార్టీలో ప్రతి ఒక్కకార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, అందరికీ తగిన రీతిలో పదవులు ఇవ్వడం జరుగుతుందని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కమలాక్షి రాజన్ పేర్కొన్నారు. పార్టీ మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం కూకట్ పల్లి ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళా నాయకుల, కార్యకర్తల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మహిళా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులను రేషన్ కార్డులు పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. 33% మహిళ ల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తనయుడు సాయి భగీరథ పై కేసు నమోదు అయినందున నైతికంగా ఆయన తన మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని రమేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణలత, మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పుష్పారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి







**ఉప్పల్, మే 11,ప్రజా జ్యోతి :**దచిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను సాధించిన విద్యార్థులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాతో సత్కరించి, వారికి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన పదో తరగతి పిల్లలు మంచి మార్కులు సాధించే విషయంలో సహకరించిన ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులను కూడా వారు అభినందించారు .అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో తాను ఎక్కడ కూడా కాంప్రమైజ్ కానని వారికి పాఠశాలలో కావలసిన అన్ని పనులను చేపడతానని అదేవిధంగా నూతన భవనం పనులు కూడా వెంటనే సాంక్షన్ చేయించి పూర్తి చేయించే విధంగా అన్ని చర్యలు చేపడతానని అన్నారు. మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రిన్సిపల్ అంజి రెడ్డి స్కూల్ యాజమాన్యం పిల్లల పట్ల ప్రత్యేక చొరవ శ్రద్ధ తీసుకొని పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు తెప్పించే విషయంలోఅహర్నిశలు కృషి చేశారని వారికి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని మరొక్కసారి పిల్లలను అభినందిస్తూ ఇంటర్మీడియట్లో కూడా మంచి ర్యాంకులు సాధించాలని ఆల్ ద బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్వప్న హత్య కేసులో పోలీసుల వైఫల్యం

- న్యాయవాది రఘునాథ్ వేరోస్
- నిందితులకు డిఫాల్ట్ బెయిల్‌పై న్యాయవాదుల ఆగ్రహం
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** యువ న్యాయవాది స్వప్న హత్య కేసులో ప్రధాన నిందితులకు డిఫాల్ట్ బెయిల్ లభించడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బార్ కౌన్సిల్ సభ్యుడు రఘునాథ్ వేరోస్ విమర్శించారు. ఇటీవల చేవెళ్లలో జరిగిన యువ న్యాయవాది హత్య కేసు పురోగతిపై ఆయన స్థానిక న్యాయవాదులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వప్న హత్య కేసులో న్యాయవాదుల సమక్షంలో సరైన పర్యవేక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. నాడు స్వప్న హత్య ఘటనపై వచ్చిన విశేష స్పందన చేవెళ్ల న్యాయవాదుల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఓ మహిళా న్యాయవాదిని పథకం



ప్రకారం దారుణంగా హత్య చేసిన నిందితులకు డిఫాల్ట్ బెయిల్ రావడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రెండు వందల మందికి పైగా న్యాయవాదులు కలిసి సీపీకి ఫిర్యాదు చేయగా సిట్ ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారని, అయితే ఆ సిట్‌లో ఎలాంటి అధికారులు ఉన్నారు? ఇప్పటివరకు ఏం పురోగతి సాధించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేసు దర్యాప్తును కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా న్యాయవాదులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని



హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. స్వప్న హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం క్షమించరానిదని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారి చేవెళ్లకు వచ్చిన రఘునాథ్ వేరోస్‌కు స్థానిక న్యాయవాదులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. స్వప్న హత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు.

# మోదీ సభ విజయవంతం -- తెలంగాణలో మార్పునకు సంకేతం...అత్తికారి మల్లేష్



**బాలానగర్, మే 11 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్‌లో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ అశేష జనవాహిని మధ్య అత్యంత విజయవంతం కావడంపై కూకట్‌పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు అత్తికారి మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు, మోదీ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో బీజేపీ సాధిస్తున్న వరుస విజయాలే ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణలో మార్పు ఖాయమని మల్లేష్ పేర్కొన్నారు. నిన్నటి సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూస్తుంటే, తెలంగాణలో తదుపరి ప్రభుత్వం బీజేపీదేనన్న స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సబ్‌కా సాథ్ – సబ్‌కా వికాస్ లక్ష్యంగా కులమతాలకు అతీతంగా 'అందరి వాడు'గా మోదీ పాలన సాగుతోందని, కేంద్ర పథకాలు ప్రతి పేదవాని గడపకు చేరుతున్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ పర్యటనలు కేవలం రాజకీయ సభలు మాత్రమే కావు.. అవి దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేసే యజ్ఞాలు. తెలంగాణలో కూడా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందుకు బీజేపీయే సరైన ప్రత్యామ్నాయమని నిన్నటి సికింద్రాబాద్ సభతో తేలిపోయింది,"కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకులు అత్తికారి మల్లేష్, పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తును మార్చడానికి బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ప్రధాని ఇచ్చిన పిలుపుతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొందని మల్లేష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నేతృత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.


మోదీ వ్యాఖ్యలు సీఎం రేవంత్ పనితీరుకు నిదర్శనం

# . కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు:ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మే 11.(ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు ఆయన పనితీరును పరోక్షంగా మెచ్చుకున్నట్టేనని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు.సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని పారదర్శకంగా పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు, మహిళలు, యువత, పేదల కోసం చేపడుతున్న పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్న విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.ప్రధానమంత్రి వ్యాఖ్యలు తెలంగాణ ప్రభుత్వం సరైన దిశలో ముందుకు సాగుతోందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఎమ్మెల్యే శ్రీగణేష్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమంలో ముందంజలో కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# స్వయంభు లింగాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, మే 11(ప్రజా జ్యోతి):** ఉత్తర భారతదేశంలోని కాశీ క్షేత్రానికి సమానమైన మహిమ కలిగిన క్షేత్రంగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం జిల్లా భీమిలి మండలంలోని కాశీ పట్టణం గ్రామంలో వెలసిన స్వయంభు శివలింగాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వయంభు శివలింగం ఎంతో మహిమాన్వితమైందని భక్తులు విశ్వసిస్తుండగా, ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజల సుఖశాంతులు, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశి గోవంశ రక్షణ సంవర్ధన సమితి

- గోరక్ష విభాగము విశ్వహిందూ పరిషత్ తెలంగాణ
- గోడపత్రికను ఆవిష్కరించిన బిజెపి సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్



**ఉప్పల్, మే 11, ప్రజా జ్యోతి :** రామంతపూర్ బిజెపి సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ వల్లపు జగన్ యాదవ్ దేశి గొ వంశ రక్షణ సువర్తన సమితి ఆధ్వర్యంలో గొ రక్షణ కొరకు గ్రామ గ్రామాన జన జాగరణ 2026 పత్రికను ఆవిష్కరించడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 1977లో అమలు చేసిన గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి, అక్రమంగా లో ఉన్న గొ చర భూములను విముక్తి చేయాలి, ప్రతి జిల్లాలో కనీసం 10 ఎకరాల స్థలములో ప్రభుత్వమే గోశాలలను ఏర్పాటు చేయాలి,చట్ట విరుద్ధంగా నడుస్తున్న గోవధశాలలను తక్షణమే మూసివేయాలి, గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలి, గో ఆధారిత వ్యవసాయదారులకు సబ్సిడీ ప్రకటించాలి ఈ కార్యక్రమంలో జిల్లా అభిలాష్ బజరంగ్దళ్ విద్యానగర్ జిల్లా కన్వీనర్, సందీప్ విద్యానగర్ జిల్లా కో కన్వీనర్ మహేందర్ శివ బజరంగ్దళ్ సభ్యులు గోడపత్రిక ఆవిష్కరణలు పాల్గొన్నారు

## ఆల్వాల్ సరస్సుల్లో గుర్రపు డెక్క నిర్మూలనకు శాశ్వత చర్యలు తీసుకోవాలి -- బీజేపీ నేత కె. శ్రీనివాస్ వర్మ వినతి



**ఆల్వాల్, మే 11: (ప్రజా జ్యోతి):** ఆల్వాల్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రధాన సరస్సుల్లో రోజురోజుకూ పెరుగుతున్న గుర్రపు డెక్క (వాటర్హైసింత్) సమస్యపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాస్ వర్మ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ అధికారులు తరచూ గుర్రపు డెక్క తొలగింపు చర్యలు చేపడుతున్నప్పటికీ, సరస్సుల్లోకి మురుగునీరు నిరంతరం చేరుతుండటంతో కొద్ది రోజులకే మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సరస్సుల పరిరక్షణకు శాశ్వత పరిష్కారంగా మురుగునీటిని డైవర్ట్ చేయడం లేదా ఎస్ టి పి ద్వారా శుద్ధి చేసి సరస్సుల్లోకి విడుదల చేయాలని కోరారు. అలాగే సరస్సుల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, కంచెల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, నిరంతర పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల ద్వారా సరస్సులు కాలుష్యానికి గురికాకుండా రక్షించబడటంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని, ప్రజలకు ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఆల్వాల్ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, అనిల్, కార్తీక్, ఉష, సుజాత, ఈశ్వర్ రాజు, ఎం. రవి, రామ్ సింగ్, వర కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ కనాజిగూడ శ్రీనివాస కాలనీలో నూతన కమిటీకి ఘన స్వాగతం


మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ చేత శాలువాతో సన్మానం -- అభివృద్ధి పనులపై హామీ





**అల్వాల్ మే 11(ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కనాజిగూడ శ్రీనివాస కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను వెంకటాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం కాలనీ వాసుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీ ప్రజల తీర్పు మేరకు ఏర్పడిన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ కమిటీ కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఇటీవల కాలనీలో కార్పొరేటర్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.
మిగిలిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు ఈ అభివృద్ధి పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దినేష్ జైన్‌తో పాటు వి.సి. వంశీ, జి.ఎస్. రాజన్ బాబు, జె.ఎస్. శ్రీనివాస్ చారి, ఓ.ఎస్. శ్రీకాంత్, టి. మనోజ్ పాల్గొన్నారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు ఫరీద్, ఎండి ఆకిఫ్, మురళీ గౌడ్, ప్రకాశ్ గౌడ్, రాజు, విజయశేఖర్, జనార్ధన్, అమూల్, రామానుజన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## నేడు కాళీ దుర్గాదేవి ఆలయంలో 24వ వార్షికోత్సవ వేడుకలు



**బోయిన్ పల్లి,మే11.(ప్రజా జ్యోతి):** అన్నా నగర్ బలం రాయి చౌరస్తా లో,ఎంఈఎస్ క్వార్టర్స్, సాపర్స్ లైన్‌లోని శ్రీ కాళీ దుర్గాదేవి ఆలయంలో 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాలలో అభిషేకం, గణపతి పూజ, కుమ్కుమార్చన, దుర్గాహోమం, హారతి, తీర్థ ప్రసాదం, అన్నప్రసాద వితరణ వంటి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.దుర్గాహోమంలో పాల్గొనదలిచిన భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి







- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రూ.10 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే
- మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్
- హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

**కొత్తూర్ మే 11 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మక్తగూడలో సర్పంచ్ బోకుల శ్రీరాముల ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ నిధులు రూ.10 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ పద్మారావు,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,సర్పంచ్ దయానంద్ గుప్తా,ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ లు రాందాస్ నాయక్,చిర్ర సాయిలు,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,ఓబీసీ సెల్ మండల్ చైర్మన్ వడ్డే శేఖర్,వార్డ్ సభ్యులు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలశివ రెడ్డి, దయ్యాల మల్లేష్,శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





- తులం బంగారం కూడా అందించాలి -- ప్రభుత్వానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి

**అల్వాల్ , మే 11: (ప్రజా జ్యోతి):** అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ప్రస్తుతం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం కూడా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈరోజు అల్వాల్ ఎం ఆర్ ఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అల్వాల్ మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన హామీల మేరకు పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు మరింత భరోసా కలిగించే విధంగా అదనపు సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.1,00,116 ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు కొంత ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, తులం బంగారం కూడా అందిస్తే ఆ కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారం మరింత తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో పారదర్శకత అత్యంత ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి, చెక్కులు ఆలస్యం కాకుండా సమయానికి అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా చెక్కులు జనరేట్ అయిన తరువాత ఎక్స్‌పైరీ డేట్ వచ్చేంవచ్చేంత వరకు కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరినప్పుడే వాటి ఉద్దేశ్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం త్వరితగతిన అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యామ్ ప్రకాష్, ఎం ఆర్ ఓ రాములు, డి టి పృథ్వీ, ఎం ఆర్ ఓ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట నరేందర్ రెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేష్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శ్రీనివాసులు, శరణ్ గిరి, సురేష్, అరుణ్ రావు, రాజేందర్, అరుణ్, మహేష్, వెంకటేష్, శివ తదితరులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళా నిర్వహణ

- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్మల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డీఈఈటీ, టాస్క్ మరియు ప్రైవేట్ కంపెనీల సహకారంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ జాబ్ మేళాలో 117 కంపెనీలు పాల్గొనగా, సుమారు 4 వేల మంది యువత నమోదు చేసుకున్నట్లు తెలిపారు. చదువుకున్న ప్రతి విద్యార్థి చిన్న ఉద్యోగం, పెద్ద ఉద్యోగం అనే తేడా లేకుండా అవకాశాలను వినియోగించుకొని అనుభవాన్ని పెంచుకోవాలని మంత్రి సూచించారు. టాస్క్, డీఈఈటీ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల నుంచి విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారని తెలిపారు. "రైట్ పర్సన్‌కు రైట్ ఉద్యోగం" లక్ష్యంగా అర్హతలకు అనుగుణంగా కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ సొల్యూషన్స్ సంస్థ ద్వారా అలేఖ్య అనే బీబీఏ విద్యార్థినికి రూ.25 వేల జీతంతో ఆఫర్ లెటర్‌ను మంత్రి అందజేశారు. ప్రియాంక, చందన్ నాయక్ తదితరులు కూడా ఆఫర్ లెటర్లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్మయి, టాస్క్ డైరెక్టర్ నితిన్, డీఈఈటీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి భగిరథ్ ను అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నిరసన

**నాగర్ కర్నూలు :** బండి సంజయ్ కుమారుడు భగీరథపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే బండి సంజయ్ కొడుకును అరెస్ట్ చేయాలని నాగర్కర్నూల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.

## "బేటీ బచావో కాదు... బేటా బచావోగా మారింది బీజేపీ నినాదం"

-మొదటిపేజీ తరువాయి

ముందు వేడుకోవాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి సభలో ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించిన తర్వాతే ఫిర్యాదు స్వీకరించడం దురదృష్టకరమన్నారు. పోక్సో చట్టం ప్రకారం మైనర్ బాలిక సమ్మతి చెల్లదని, అయినప్పటికీ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోకుండా బాధితురాలిపైనే కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. బాధిత కుటుంబాన్ని బెదిరించే ప్రయత్నాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిందితుడికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, వారి కాల్ డేటాను విచారించాలని కోరారు. అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసంలోని సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకుని నిజాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును మీడియా దృష్టికి రాకుండా దాచిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. "హనీ ట్రాప్" పేరుతో అసలు అంశాన్ని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మహిళల భద్రతపై మాట్లాడే నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయ ప్రయోజనాల కోసం కేసును బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయన్నారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వం మాది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది.

**నిధుల మంజూరు, అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్, క్రాస్ రోడ్డు లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం**



**ఉప్పల్, మే 11, ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గానికి రూ.కోట్లాది నిధులను తెస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్, కుషాయిగూడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లను అప్‌గ్రేడెషన్ కోసం రూ.37.10 కోట్ల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యం అయిందన్నారు. దీంతోనే కృతజ్ఞతగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినట్టుగా చెప్పారు ఉప్పల్ లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేపట్టారు. రెండు ప్రాంతాలలో జరిగిన పాలాభిషేక కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, ఎంత ప్రచారం చేసుకున్నా,ఎన్ని రకాల మాయమాటలు చెప్పిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌రెడ్డి నే నమ్ముతారని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కావాలన్నా, స్థానిక సమస్యల పరిష్కారం కావాలన్నా నేరు గా నన్ను లేదా మా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులను కలిసి పరిష్కరించు కోవాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కంది అగి రెడ్డి తాఫిక్ ఉప్పల్ రామంతాపూర్ చిలకనగర్ హబ్సిగూడ,నాచారం డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ రఫీక్ విజయ్ రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోపనపల్లి సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బజారు జగన్నాథ్ గౌడ్,కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్ ఈగ ఆంజనేయులు, శ్రవణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు అరుణ్ బ్లాక్ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ లింగంపల్లి రామకృష్ణ ,బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి ప్రకాష్ రెడ్డి ,కార్యకర్తలు పాల్గొన్నారు

# గిఫ్ట్‌లపై ఐటీ శాఖ నిఘా..
# ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి!

ఒకప్పుడు బహుమతులకంటూ ఓ ప్రత్యేక చట్టం ఉండేది. దీని వల్ల ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. కానీ, కొన్ని వేల కేసులు మిగిలాయి కోర్టుల్లో. పైగా ఈ బాధ్యతలను నిర్వహించేవారు సాక్షాత్తు ఇన్‌కంట్యాక్స్ అధికారులే. చాలా చాలా ఆచరణాత్మకంగా ఆలోచించి, ఈ చట్టంలోని అంశాలను చట్టం రద్దు చేసిన తర్వాత ఆదాయచట్టంలో అంతర్భాగంగా కలిపారు. 1961 చట్టంలోనే బహుమతులపై పన్ను భారానికి సంబంధించినవన్నీ ఇమిడిపోయాయి. వాటన్నింటినీ కొత్త చట్టం 2025లో యథాతథంగా పొందుపర్చారు. కట్నాలనుకోండి, కానుకలు అనుకోండి, వర దక్షిణ .. సంప్రదాయం.. ఆనవాయితీ అనుకోండి. బహుమతులు ఇవ్వడం అనాదిగా వస్తున్న ఒక పరంపర. ఇక నుంచి గిఫ్ట్ అని అందాం. గిఫ్ట్ ఇచ్చిన వ్యక్తికి ఎటువంటి పన్నుభారం ఉండదు. అయితే, చాలా మంది ఈ అంశాన్ని ఆసరాగా తీసుకుని ఏదో ఒక దొంగ పేరుతో లేని మనిషిని సృష్టిస్తారు. అయితే, ఇలాంటి గిఫ్టుల విషయంలో మూడు విషయాలను మీరు రుజువులతో నిరూపించవలసి వస్తుంది.

నిజంగా దాత ఉన్నాడా లేదా.

రెండోది వ్యవహారం జరిగిందా లేదా. అంతే. నాటకం..బూటకం కాదు కదా. బదిలీ కాగితాల పత్రాలు, దస్తావేజులు, రాతలు–కోతలు, బ్యాంకు అకౌంట్లలో పద్దులు అన్నీ ఉండాలి.

దాత స్తోమత, ఆదాయ ఆర్జన సామర్థ్యాలు, దానం ఇచ్చేందుకు 'సోర్స్' ఉండాలి.

ఈ మూడు షరతులు సక్రమంగా ఉన్నట్లయితే, నిరూపిస్తే దాతను వదిలేస్తారు. ఇక బంతి స్వీకర్త చేతిలో పడుతుంది. స్వీకర్త వ్యక్తిగత ఆదాయపు లెక్కల్లో 'గిఫ్ట్' గురించి ఆరా తీస్తారు. షరతులకు లోబడి మినహాయింపులిస్తారు లేదా పన్ను భారం వేస్తారు. ఆదాయ వర్గీకరణలో 'గిఫ్ట్'ని ఇతర



ఆదాయం కింద భావిస్తారు.

**గిఫ్ట్‌లో వివిధ రకాలు..**

నగదు, చెక్కు, బ్యాంకు బదిలీ

కంపెనీలో వాటాలు, బాండ్లు, సెక్యూరిటీలు, బంగారం, వెండి, రత్నాలు, వజ్రాలు, ఆభరణాలు, విలువైన పురాతన వస్తువులు, పెయింటింగ్స్ మొదలైనవి

ల్యాండ్, బిల్డింగ్, విల్లాలు, అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్లు, మల్గీలు.. ఇలా ఎన్నో స్థిరాస్తులు

**ఎంత వరకు మినహాయింపు..**

ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 50,000 దాటితే, అన్నింటికి కలిపి, పన్ను భారం ఏర్పడుతుంది. రూ. 50,000 లోపల గిఫ్ట్‌ల మీద ఎటువంటి పన్ను ఉండదు. లిమిట్ దాటితే మొత్తం బహుమతుల మీద పన్ను పడుతుంది. నగదు అయితే నగదు విలువ మీద ఇది ఉంటుంది. ఇక చరాస్తులైతే వాటి మార్కెట్ విలువ, అది కూడా ఫెయిర్ మార్కెట్ వేల్యూని పరిగణనలోకి తీసుకుంటారు. స్థిరాస్తులైతే రిజి?రస్టేషన్ సందర్భంలో స్టాంపు డ్యూటీ ఎంత మీద చెల్లించారో అంత విలువపైన లెక్కిస్తారు. ఇవన్నీ మీకు తెలిసినవే!

**మినహాయింపులు వర్తించే గిఫ్టులు..**

బంధువులు, తల్లిదండ్రులు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, అనువంశీకుల నుంచి వచ్చే గిఫ్టులు.

పెళ్లి సందర్భంలో ఎంత విలువైన గిఫ్టులైనా మినహాయింపు ఇస్తారు. ఒక జాబితా రాసుకోండి. నగదైనా ఫర్వాలేదు. పేరు, బంధుత్వం, విలువ రాయండి. ఆ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేయండి. కాగితాలు, పత్రాలు భద్రపర్చండి.

వీలునామా ద్వారా ఎలాంటి ఆదాయం, ఆస్తి వచ్చినా పన్నుండదు. అయితే, విల్లు ఉండాలి. అది అమల్లోకి రావాలి. చనిపోయే ముందు సెంటిమెంటు, అటాచ్‌మెంటు, సంప్రదాయం కింద బహుమతులు ఇస్తే పన్ను భారం ఉండదు.

గతంలో ఎన్నో ఉదాహరణల ద్వారా మనం ఈ విషయాలు చెప్పాం. తగిన జాగ్రత్త వహించాలి. లాజిక్కులు, మేజిక్కులు వద్దు. అబద్ధాలొద్దు. వ్యవహారాన్ని చక్కగా వ్యక్తపరచి, సరైన పత్రాలతో సంజాయిషీ ఇస్తే, ఎలాంటి చిక్కులూ ఉండవు. వివరణ ఇవ్వకపోతే, మీ ఇన్‌కం కింద భావించి పన్ను వేస్తారు. బంధువుల మధ్య గిఫ్ట్ వ్యవహారం జరిగినా, కాగితాలు ఉండాలి. ఉదాసీనత వద్దు. మన ఆలోచన ప్రకారమే జరుగుతుందన్న భ్రమ వద్దు.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలబోతోంది!

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు పెట్టుబడులకు సంబంధించిన విషయాలు చెప్పే రాబర్ట్ కియోసాకి.. తాజాగా 2026లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలబోతోందని.. భవిష్యత్తును చూడగలిగే వారికి ఇది శుభవార్త అని పేర్కొన్నారు. ఇంతకీ కియోసాకి ఇలా ఎందుకు అన్నారు?, దీని వెనుక ఉన్న అంతరార్థం ఏమిటి? అనే విషయాలను వివరంగా ఈ కథనంలో తెలుసుకుందాం. ఉత్తమ పెట్టుబడిదారులు భవిష్యత్తును చూడగలరు. ఉదాహరణకు.. నేను 1965లో వెండి ధర చాలా తక్కువ ఉండేది. ఆ సమయంలోనే వెండిని పోగు చేయడం ప్రారంభించాను. అప్పుడు నా వయసు 18 సంవత్సరాలు. ఆ నాటి నుంచి పోగు చేసిన సిల్వర్ ఇప్పుడు నా అత్యుత్తమ పెట్టుబడులలో ఒకటిగా నిలిచిందని కియోసాకి తన ఎక్స్ ఖాతాలో షేర్ పేర్కొన్నారు.

కియోసాకి ట్వీట్‌లో రెండు ప్రశ్నలను కూడా సంధించారు. ఇందులో ఒకటి 'భవిష్యత్తులో ఏమి జరగబోతోందని మీరు భావిస్తున్నారు'. మరొకటి, భవిష్యత్తులో లాభం పొందడానికి మీరు దేనిలో పెట్టుబడి పెట్టగలరు?'. ఈ ప్రశ్నలకు నెటిజన్లు తమదైన రీతిలో జవాబులు ఇస్తున్నారు. పెట్టుబడుల విషయంలో జాగ్రత్త అని చెబుతూనే.. 2026లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ



కుప్పకూలబోతోంది. భవిష్యత్తును చూడగలిగే వారికి ఇది శుభవార్త. అంధులకు ఇది దుర్వార్త. అని కియోసాకి తన ట్వీట్ ముగించారు.

**వెండి ధరలు ఇలా..**

నిజానికి వెండి ధరలు కొన్నాళ్లుగా భారీగా పెరుగుతూనే ఉన్నాయి. 2025 జనవరి రూ.90 వేల వద్ద ఉన్న కేజీ సిల్వర్ ధర, 2026 ప్రారంభంలో రూ.2.34 లక్షలకు చేరింది. ఆ తరువాత రూ.3.85 లక్షలకు చేరి కొనుగోలుదారులకు షాకిచ్చింది. కాగా ఇప్పుడు వెండి ధర రూ.2.85 లక్షల వద్ద ఉంది. దీన్నిబట్టి చూస్తే.. వెండి ధరలలో ఎలాంటి పరిణామాలు జరిగాయో స్పష్టమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ ధరలు పెరుగుతాయి అని చెప్పడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు.

# వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌కు అగ్రస్థానం..
# ప్రపంచకప్ బెర్తు ఖాయమైందిగా!

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు అగ్రస్థానం కొల్లగొట్టింది. వార్షిక వన్డే ర్యాంకింగ్స్(ాణ× ుముఎ =ఖఅనెఱఅస్త్రం)లో టీమిండియా అత్యధికంగా పాయింట్లతో మొదటి స్థానం దక్కించుకుంది. రేటింగ్ కొద్దిగా తగ్గినప్పటికీ 118 పాయింట్లతో శుభ్‌మన్ గిల్(ాష్ట్రబఎఝఅ +అశ్రీశ్రీ) సేనకు తొలి ర్యాంక్ సొంతమైంది. తద్వారా వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న వన్డే ప్రపంచకప్ పోటీలకు భారత్ నేరుగా అర్హత సాధించనుంది. వార్షిక వన్డే ర్యాంకింగ్స్ కోసం ఐసీసీ కీలక అంశాలపై దృష్టి సారించింది. నిరుడు మే నుంచి ఆడిన మ్యాచ్‌లకు వంద శాతం.. గత రెండు ఏళ్లలో సాధించిన విజయాలకు యాభై శాతం ప్రాధాన్యం ఇస్తూ ర్యాంకింగ్స్ ప్రకటించింది ఐసీసీ. ఐసీసీ పురుషుల వన్డే జట్టు ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానం సాధించింది. ఆ తర్వాత న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ఉన్నాయి అని ఐసీసీ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. గత రెండేళ్లలో వన్డే క్రికెట్‌లో అదరగొడుతున్న న్యూజిలాండ్(113 పాయింట్లు), ఆస్ట్రేలియా(109 పాయింట్లు) రెండు, మూడు ర్యాంకులో నిలిచాయి. దక్షిణాఫ్రికా జట్టు 102 పాయింట్లతో నాలుగులో.. పాకిస్థాన్ 98 పాయింట్లతో ఐదో ర్యాంక్ సాధించాయి. శ్రీలంక, అఫ్గనిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్,




వెస్టిండీస్ టాప్–10లో చోటు దక్కించుకున్నాయి. అయితే.. వీటిలో ఎనిమిది ర్యాంకులోని జట్లన్నీ నేరుగా వన్డే ప్రపంచకప్ పోటీలకు అర్హత సాధించనున్నాయి.

## స్కాట్లాండ్ జట్టులో ఇంగ్లండ్ స్టార్.. అండర్-19 అమ్మాయిలకు తొలి అవకాశం..!




మహిళల టీ20 ప్రపంచకప్ కోసం స్కాట్లాండ్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. రెండోసారి మెగా టోర్నీకి అర్హత సాధించిన స్కాట్లాండ్‌కు క్యాథరీన్ బ్రౌసీ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. సోమవారం సెలెక్టర్లు ఎంపిక చేసిన 15 మందితో కూడిన పటిష్టమైన బృందంలో తొమ్మిదేళ్లుగా జాతీయ జట్టుకు ఆడని కిర్‌స్టిన్ గోర్డన్ కు చోటు దక్కింది. అండర్–19 టీ20 వరల్డ్‌కప్‌లో మెరిసిన పలువురికి మెగా టోర్నీకి తీసుకోవడం విశేషం. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గ్లోబల్ క్వాలిఫయర్‌లో సూపర్ సిక్స్ చేరడం ద్వారా రెండోసారి టోర్నీకి అర్హత సాధించింది స్కాట్లాండ్. ఈ మెగా ఈవెంట్‌లో సత్తా చాటాలనే ఉద్దేశంతో సీనియర్లు, జూనియర్లకు ప్రాధాన్యమిచ్చారు సెలెక్టర్లు. ముఖ్యంగా 2018లో ఇంగ్లండ్‌కు ఆడిన కిర్‌స్టీ గోర్డన్ ఈసారి సొంతదేశం జెర్సీతో మెగా టోర్నీలో పాల్గొననుంది. 2017 తర్వాత కిర్‌స్టిన్ స్కాట్లాండ్‌కు ఆడడం ఇదే తొలిసారి. అలానే.. నిరుడు అండర్–19 టీ20 వరల్డ్‌కప్‌లో రాణించిన బౌలర్ గాబ్రియెల్లా ఫొంటెన్లా, వికెట్ కీపర్ బ్యాటర్ పిప్పా స్ప్రౌల్, అన్‌క్యాప్డ్ బౌలర్ మైసీ మసీరాలు తొలిసారి సీనియర్ టీమ్‌కు ఎంపికయ్యారు. 'ప్రపంచకప్ కోసం పదిహేను మందిని ఎంపిక చేయడం చాలా కష్టంగా అనిపించింది. చాలామంది ప్రతిభావంతులు ఉండడమే అందుకు కారణం. గతకొన్నేళ్లుగా స్కాట్లాండ్‌లో మహిళల క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణకు ఇది నిదర్శనం. మెగా టోర్నీ కోసం అన్ని విభాగాల్లో సమతూకంతో కూడిన బృందాన్ని ఎంపిక చేశాం. ఈ స్క్వాడ్ కచ్చితంగా ప్రపంచకప్‌లో విజయవంతం అవుతుదనే నమ్మకముంది. స్క్వాడ్‌లో కిర్‌స్టీ గోర్డన్ వంటి ప్రపంచస్థాయి క్రికెటర్లు ఉన్నారు. గోర్డన్ రాకను మేము స్వాగతిస్తున్నాం. స్కాట్లాండ్ క్రికెట్ ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఆమె తోడ్పడుతుందనే నమ్మకముంది. ఆమెతో కలిసి పనిచేసేందుకు.. తన నైపుణ్యాలను మరింత సానబెట్టేందుకు ఎదురు చూస్తున్నా' అని వల్లసీ పేర్కొంది. ప్రపంచకప్ కంటే ముందు బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో ముక్కోణపు సిరీస్ ఆడనుంది. స్కాట్లాండ్ వరల్డ్‌కప్ స్క్వాడ్ : క్యాథరీన్ బ్రౌసీ(కెప్టెన్), చోలె అబెల్, ఒలివియా బెల్, సారాయ్ బ్రైసీ, డార్సీ కార్టర్, ప్రియాంజ్ ఛటర్జీ, గాబ్రియెల్లా ఫొంటెన్లా, క్యాథరిన్ ఫ్రేజర్, కిర్‌స్టీ గోర్డన్, ఐల్సా లిస్టర్, మైసీ మసేరియా, అబతాహ మక్సూద్, మేగన్ మెక్‌కొల్ , రాచెల్ స్లేటర్, పిప్పా స్ప్రౌల్. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12 నుంచి పొట్టిప్రపంచకప్ మొదలవ్వనుంది. గ్రూప్ దశలో స్కాట్లాండ్ ఐదు మ్యాచ్‌లు ఆడనుంది.

# స్పోర్ట్స్

## ప్రియాన్ష్, శ్రేయాస్ అర్ధశతకాలు.. ఢిల్లీ ముందు భారీ లక్ష్యం..!




ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన పంజాబ్ కింగ్స్(ాబఆఅఝఎ ఖఱఅస్త్రం) ధర్మశాలలో భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(56) విధ్వంసక ఆటతో రెచ్చిపోగా.. పవర్ ప్లేలో ఢిల్లీ బౌలర్లు నీరుగారిపోయారు. కూపర్ కొన్నొల్లీ(38) అండగా మిడిల్ ఓవర్లో శ్రేయాస్ అయ్యర్(59 నాటౌట్) దంచేశాడు. ఆఖర్లో మిచెల్ స్టార్క్(2–57) రెండు వికెట్లు తీసినా సూర్యాన్ష్ షెడ్గే(21 నాటౌట్) మెరుపులతో పంజాబ్ స్కోర్ రెండొందలు దాటింది. కానీ, చివరి ఓవర్లో ఎంగిడి ఏడు పరుగులే ఇవ్వగా పంజాబ్ 210కి పరిమితమైంది. హ్యాట్రిక్ ఓటముల నుంచి గెలుపు తోవ తొక్కాలనే కసితో పంజాబ్ ఓపెనర్లు ఆడారు. తొలి ఓవర్ నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడిన ప్రియాన్ష్ ఆర్య(56) ఎడాపెడా దంచేశాడు. అతడి ధాటికి పవర్ ప్లేలోనే స్కోర్ 70 దాటింది. ధాటిగా ఆడిన ప్రియాన్ష్ నబీ ఓవర్లో సింగిల్‌తో ఐదో ఆఫ్ సెంచరీ సాధించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్(18)ను ముకేశ్ ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే ప్రియన్ష్‌ను ఔట్ చేసిన మధ్వా తివారీ(2–40) రెండో వికెట్ అందించాడు. ఓపెనర్లు వెనుదిరిగినా కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(59 నాటౌట్), కూపర్ కొన్నొల్లీ(38)లు దూకుడు కొనసాగించారు. వీరిద్దరి విధ్వంసంతో 16 ఓవర్లకే స్కోర్ 160 దాటింది. మధ్వా ఓవర్లో సిక్సర్‌తో అయ్యర్ అర్ధ శతకం సాధించాడు. కానీ, అదే ఓవర్లో రెండోసారి బంతిని స్టాండ్స్‌లోకి పంపబోయిన కొన్నొల్లీ నేరుగా మిల్లర్ చేతికి చిక్కాడు. తర్వాతి ఓవర్లో స్టార్క్ వరస బంతుల్లో స్టొయినిస్(1), శశాంక్ సింగ్(0)లను ఔట్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. అయితే.. సూర్యాన్ష్ షెడ్గే(21 నాటౌట్) సిక్సర్‌తో హ్యాట్రిక్‌ను అడ్డుకున్నాడు. ఎంగిడి చివరి ఓవర్లో 7 పరుగులే ఇవ్వడంతో 220 ప్లస్ కొట్టాలనుకున్న పంజాబ్ 210తోనే సరిపెట్టుకుంది.




# ముంబైలో గ్రాండ్‌గా 'పెద్ది' ట్రైలర్ లాంచ్..

## పాన్ ఇండియా మార్కెట్‌పై భారీ ఫోకస్!

టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న పెద్ది సినిమా ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్‌తో భారీ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ముంబైలో గ్రాండ్ ఈవెంట్ ద్వారా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసారు.మే 18న ముంబైలో జరగబోయే ఈవెంట్ ద్వారా ట్రైలర్ విడుదల చేస్తున్నట్టు అఫీషియల్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీ మార్కెట్‌పై కూడా భారీ స్థాయిలో ఫోకస్ పెట్టిన చిత్ర బృందం, ట్రైలర్ లాంచ్‌ను బాలీవుడ్ మీడియా సమక్షంలో నిర్వహించేందుకు సిద్ధమవడం చర్యనీయాంశం అయింది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు ముంబై ప్రధాన ప్రమోషనల్ హబ్‌గా మారిన నేపథ్యంలో 'పెద్ది' టీమ్ కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. ఈ ట్రైలర్ ఈవెంట్‌కు చిత్ర యూనిట్‌తో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్‌లో సినిమాపై బజ్ పెంచేందుకు ప్రత్యేకంగా మీడియా ఇంటరాక్షన్స్, ఫ్యాన్స్ ఈవెంట్స్ కూడా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సినిమాలో హీరో పాత్రను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని మాస్ అవతార్‌లో చూపించబోతున్నారనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి పెంచింది. గ్రామీణ నేపథ్యంతో పాటు భారీ యాక్షన్ ఎలిమెంట్స్, భావోద్వేగ కథాంశం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ కోసం ప్రత్యేకంగా హై వోల్టేజ్ యాక్షన్ షాట్స్, ఎమోషనల్ డైలాగ్స్‌ను కట్ చేస్తున్నారని సమాచారం. ముంబైలో ట్రైలర్ లాంచ్ నిర్వహించడం వెనుక మరో ముఖ్య కారణం హిందీ మార్కెట్‌లో భారీ ఓపెనింగ్స్ సాధించాలనే లక్ష్యమేనని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల దక్షిణాది సినిమాలకు ఉత్తరాదిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ భారీ ప్రమోషన్ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలో కూడా 'పెద్ది'పై ఇప్పటికే భారీ చర్చ జరుగుతోంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి ముంబై వేదికగా జరగనున్న 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మరింత బలంగా నిలబెట్టే ఈవెంట్‌గా మారనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.






# ప్రియాంకా చోప్రా వారణాసి షూటింగ్ అప్‌డేట్..!

ఎస్ఎస్ రాజమౌళి –మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ఆరు నెలలు నరకం చూశా.. కంట్రోల్ చేసుకోలేక ఏడ్చేదాన్ని - కియారా అద్వానీ

తల్లి అయిన తర్వాత తన జీవితం పూర్తిగా మారిపోయింది అంటుంది బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. తాజాగా ఆమె ప్రముఖ పాడ్‌కాస్ట్ హోస్ట్ రాజ్ షమానికి ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భగా పోస్ట్‌పార్టమ్ (ప్రసవం తర్వాత తల్లి శరీరం, మానసిక స్థితిలో వచ్చే మార్పు) గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయింది. 'పాప పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు నరకం చూశా. నాపై నాకే జాలి చూపించుకోవడం కష్టంగా అనిపించింది. చిన్న చిన్న విషయాలకే ఏడ్చేదాన్ని. నా భావోద్వేగాలను కంట్రోల్ చేసుకోలేకపోయేదాన్ని. నా మనసులోని భావాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, వాటికి ప్రాధాన్యత ఇవ్వడానికి సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఇంతకాలం కుటుంబం, పని, ఇతరుల గురించి మాత్రమే ఆలోచించిన నేను.. నా కోసం కూడా సమయం కేటాయించుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం మాతృత్వం నేర్పింది. ఈ కష్ట సమయంలో నా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా చాలా సపోర్ట్ చేశాడు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. ప్రతి రోజు రాత్రి నా దగ్గరకే వచ్చేవాడు. డ్రైవ్‌కి తీసుకెళ్లేవాడు. ఆ చిన్న డ్రైవ్స్ కూడా నాకు ఎంతో మానసిక ప్రశాంతతను కలిగించేవి' అంటూ కియారా ఎమోషనల్ అయింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# రూ.25 లక్షల ఆఫర్.. ఫామ్‌హౌస్‌కు రమ్మన్నారు.. కానీ

బిగ్‌బాస్ షోతో ఫేమస్ అయిన టాలీవుడ్ బ్యూటీ కిర్రాక్ సీత. బిగ్‌బాస్ సీజన్–8 కంటెస్టెంట్‌గా అభిమానులను మెప్పించింది. మొదట యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించిన సీత 7 ఆర్ట్స్ సరయుతో కలిసి చాలా వీడియోలు చేసింది. అంతే కాకుండా బేబీ మూవీలో హీరోయిన్ పక్కన ఆకట్టుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్‌గా నెగిటివ్ రోల్‌లో అద్భుతంగా నటించింది. బిగ్‌బాస్ షో మరింత ఫేమ్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ ముద్దుగుమ్మ తనకెదురైన అనుభవాలను పంచుకుంది. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయట పెట్టింది. ఓ సారి సినిమా ఛాన్స్ అని కాల్ చేసి అడిగారని తెలిపింది. 7 ఆర్ట్స్‌లో చేసే సమయంలోనే సినిమా ఛాన్స్ ఉందని ఫోన్ చేసి చెప్పారని గుర్తు చేసుకుంది. అయితే ఫామ్ హౌస్‌కి రావాలిని పిలిచారని తెలిపింది. మొదట సరే అన్నా.. కానీ నేను వెళ్లలేదు.. మళ్లీ రెండు రోజుల తర్వాత కాల్ చేసి అడిగారని పేర్కొంది. ఇక్కడికి వస్తే మీకు రూ.25 లక్షలు ఇస్తారని చెబితే నేను సున్నితంగా తిరస్కరించానని సీత వెల్లడించింది. కొంతమంది ఇలా నంబర్ దొరికితే చాలు కాల్ చేస్తుంటారని కిర్రాక్ సీత తెలిపింది. కేవలం టైమ్‌పాస్‌కు కూడా ఇలా కాల్స్ చేస్తారని వివరించింది. ఎలా ఉంటది అని నేను అడుగుతా.. ఇండస్ట్రీ గురించి మీకు తెలుసు కదా?? అని అంటారని పేర్కొంది. అప్పుడు నేను వెంటనే ఇలా అడగడానికి మీకు సిగ్గుందా? అని వెంటనే ఇచ్చిపడేస్తానని సీత వెల్లడించింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# ఎర్రమందారంగా డస్కీ బ్యూటీ డింపుల్

ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శర్వానంద్.. త్వరలో 'భోగి'తో రాబోతున్నాడు. విలేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నారు. సంపత్ నంది దర్శకుడు. ఆగస్టు 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రం నుంచి ఇప్పుడు డింపుల్ హయాతి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇప్పటికే హీరోహీరోయిన్లు అయిన శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ లుక్స్ రిలీజ్ చేశారు. తాజాగా మందారం అనే పాత్రలో డింపుల్ హయాతి లుక్ రిలీజ్ చేశారు. ఇందులో ఎర్రచీరలో డిఫరెంట్‌గా కనిపించింది. ఈ ఏడాది సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో ఓ హీరోయిన్‌గా చేసినప్పటికీ హిట్ అయితే దక్కలేదు. కెరీర్ ప్రారంభం నుంచి హీరోయిన్‌గా పలు సినిమాలు చేస్తున్న డింపుల్ హయాతికి సరైన సక్సెస్ రావట్లేదు. మరి 'భోగి'లో మందారం పాత్ర అయినా దాన్ని తీసుకొస్తుందేమో చూడాలి?

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com